తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, ఆగస్టు 30, 2025 | సంపుటి-1 సంచిక-260 పేజీలు- 10
The Largest Readers Local Digital Daily

## అన్నిరంగాల్లో ఆడపిల్లలను ప్రోత్సహించాలి

### విద్యార్థులు ఇష్టమైన కోర్సులనే ఎంచుకోవాలి

- పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు
- ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు ఒక భాగంకావాలి
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

5











# పరిహాసంగా పరిహారం!

### సిగాచి మృతుల కుటుంబాల ఎదురుచూపు



- ఘటనపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు
- ఘటనపై సైంటిస్టు బాబూరావు హైకోర్టులో పిల్
- ప్రభుత్వం తరపున చీఫ్ సెక్రటరీ కౌంటర్ దాఖలు
- సెప్టెంబర్ 16న తదుపరి విచారణ
- పరిహారం చెల్లింపులో స్పష్టత కరువు
- ఇంకా విడుదల కాని హై పవర్ కమిటీ నివేదిక
- పరిహారం కోసం బాధిత కుటుంబాల ఎదురుచూపులు

వివరాలు 3లో

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా కంపెనీలో భారీ అగ్నిప్రమా దం జరిగింది కార్మికులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కు రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్‌రెడ్డి మృతు లకు రూ.కోటి నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్ష లు ఇవ్వనున్నట్లు చెప్పారు. అంతేగాకుండా ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి ప్రభు త్వం నిపుణుల కమిటీ, హైపవర్ కమిటీని వేసింది. ప్రమాదం జరిగి నెలరోజులైనా మృతులకు, బాధితు లకు నష్టపరిహారం అందకపోవడం, ప్రమాదానికి కారణమైన కంపనీ యాజమాన్యంపై కేసు నమోదైనా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, నష్టపరి హారం ప్రభుత్వం చెల్లిస్తుందా లేక యాజమాన్యం చెల్లిస్తుందా అనేది ప్రశ్నార్థకంగా మారడంతో సీనియర్ సైంటిస్టు బాబూరావు అనే వ్యక్తి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీంతో ప్రభుత్వం ఈనెల 27 వరకు సమయం కోరింది. దీంతో గురువారం నాడు సిగాచి కేసు విచారణ కొద్దిసేపు జరిగింది. గురు వారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. హోం, పరిశ్రమల, కార్మిక శాఖలు, జిల్లా కలెక్టర్ నుండి వచ్చిన సమాచారంతో చీఫ్ సెక్రటరీ ఒక ఏకీకృత కౌంటర్‌ను దాఖలు చేశారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- పంట నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలి
- రాయిన్ పల్లి పంపింగ్ ఛానల్ ను పునరుద్ధరించాలి
- మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

2



## సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం

- బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

2

## దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయండి

- పనులు పూర్తయ్యే వరకు భారీ వాహనాలను అనుమతించొద్దు
- మదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్




త్వరలో అందుబాటులోకి...

## సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

### తుది దశకు చేరిన నిర్మాణ పనులు

- లక్ష చదరపు అడుగుల్లో భవనం
- 24 విభాగాల్లో అత్యవసర సేవలు, ఓపీడీ సేవలు
- కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా వసతులు
- పటాన్‌చెరు నియోజకవర్గానికి తలమానికం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
- సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం

4



# సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ఆగష్టు 29 (సిరి న్యూస్) : హవేలీ ఘన్పూర్ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశీలించి సహాయక చర్యలను ముమ్మరం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం హవెలి ఘనపూర్ మండలంలో పర్యటించారు. పోచమ్మరాల్ సమీపంలో జాతీయ రహదారిపై కొట్టుకుపోయిన బ్రిడ్జిని పరిశీలించి తాత్కాలిక మారమ్మతులు చేపట్టారు. అర్మీ బృందం చేపట్టిన చర్యలను ముమ్మరం చేశారు. మంజీరా పరివాహక గ్రామం సర్ధనలో పర్యటించి పలు సూచనలు చేశారు. బూర్గుపల్లిలో రోడ్డు కొట్టుకుపోగా తాత్కాలిక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విపత్తుల కాలంలో ప్రజలకు అండగా జిల్లా యంత్రాంగం రక్షణగా ఉంటుందని. ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేసిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ సింధు రేణుక, డిఎస్పీ ప్రసన్న కుమార్, సిఐ రాజశేఖర్ రెడ్డి ఉన్నారు.



# దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు చేయండి

- మదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్

**పాపన్నపేట ఆగష్టు 29 (సిరి న్యూస్) :** ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పాడైపోయిన రోడ్లను, కల్వర్టులను వెంటనే బాగు చేయించాలని మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం, ఆయన పాపన్నపేట మండలంలోని నార్సింగి-పెద్ద శంకరంపేట రహదారిని పర్యటించారు. ముఖ్యంగా, నార్సింగి కల్వర్టు వద్ద భారీ వర్షాలకు కొట్టుకుపోయిన రోడ్డును, దెబ్బతిన్న కల్వర్టును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా, అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ.. మరమ్మతులు పూర్తయ్యే వరకూ ఆ మార్గంలో భారీ వాహనాలను అనుమతించకుండా ఆర్&బి (R&B) మరియు పోలీస్ అధికారులు కలిసి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సతీష్ కుమార్, ఆర్&బి ఏఈ రవికుమార్, ఆర్ఐ శరత్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, సంతోష్ రెడ్డి బాబర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- పంట నష్టపోయిన వారికి నష్టపరిహారం చెల్లించాలి
- రాయిన్ పల్లి పంపింగ్ ఛానల్ ను పునరుద్ధరించాలి
- మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్, ఆగష్టు 29 (సిరి న్యూస్) :** మెదక్ మండలంలోని రాయన్ పల్లి ప్రాజెక్టు పరిసర ప్రాంతాలను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రాయన్ పల్లి ప్రాజెక్ట్ దిగువన 2000ఎకరాల్లో పంట పొలాలకు సాగు నీరు అందిస్తుందన్నారు. ప్రాజెక్ట్ సంబంధించిన పుష్పల వాగుపై నిర్మించిన దోనే పంపింగ్ ఛానల్ నీళ్ల సరఫరా కెనాల్ కు పంపింగ్ చేసేది ఈ దోనేనని, మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద ఉధృతికి దిమ్మేలు దోనే కొట్టుకపోయిందన్నారు. దీని వల్లనా 2000 ఎకరాలకు నీళ్లు అందించే వసతి కోల్పోయిందన్నారు. దీనివల్ల 7 గ్రామాలకు సంబదించిన పంట పొలాలకు సాగు నీరు కు ఆటంకం కలుగుతుందని, వెంటనే మారమ్మతులు చేయించాలన్నారు. లేని యెడల రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురువుతాయని ప్రభుత్వం వెంటనే ఈ దోనే పనులను పునరుద్దరించాలన్నారు. కెనాల్ ఛానల్ పనులను యుద్ధప్రాతి పదికన పనులను నిర్మించి రైతులకు ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఇలాంటి విపత్తు పరిస్థితులలో ప్రభుత్వం ఈ దోనే నిర్మాణ పనులను వెంటనే చెపట్టాలని పేర్కొన్నారు. వీరితోపాటు జడ్పీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, నాయకులు కిష్టయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



- ఘటనపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు
- ఘటనపై సైంటిస్టు బాబూరావు హైకోర్టులో పిల్
- ప్రభుత్వం తరపున చీఫ్ సెక్రటరీ కౌంటర్ దాఖలు
- సెప్టెంబర్ 16న తదుపరి విచారణ
- పరిహారం చెల్లింపులో స్పష్టత కరువు
- ఇంకా విడుదల కాని హై పవర్ కమిటీ నివేదిక
- పరిహారం కోసం బాధిత కుటుంబాల ఎదురుచూపులు

# పరిహాసంగా పరిహారం!

## సిగాచి మృతుల కుటుంబాల ఎదురుచూపు

(**ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్**) సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా కంపెనీలో భారీ అగ్నిప్రమాదం జరిగింది కార్మికులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం రేవంత్‌రెడ్డి మృతులకు రూ.కోటి నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటి ంచారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్షలు ఇవ్వనున్నట్లు చెప్పారు. అంతేగాకుండా ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి ప్రభుత్వం నిపుణుల కమిటీ, హైపవర్ కమిటీని వేసింది. ప్రమాదం జరిగి నెలరోజులైనా మృతులకు, బాధితులకు నష్టపరిహారం అందకపోవడం, ప్రమాదానికి



కారణమైన కంపనీ యాజమాన్యంపై కేసు నమోదైనా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని, నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందా లేక యాజమాన్యం చెల్లిస్తుందా అనేది ప్రశ్నార్ధకంగా మారడంతో సీనియర్ సైంటిస్టు బాబూరావు అనే వ్యక్తి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీంతో ప్రభుత్వం ఈనెల 27 వరకు సమయం కోరింది. దీంతో గురువారం నాడు సిగాచి కేసు విచారణ కొద్దిసేపు జరిగింది. గురువారం మధ్యాహ్నం రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. హోం, పరిశ్రమల, కార్మిక శాఖలు, జిల్లా కలెక్టర్ నుండి వచ్చిన సమాచారంతో చీఫ్ సెక్రటరీ ఒక ఏకీకృత కౌంటర్‌ను దాఖలు చేశారు.

### కౌంటర్ దాఖలులో విషయాలు ఇలా...

సిగాచి ఘటనలో మరణించిన, గాయపడిన శాశ్వత, తాత్కాలిక, కాంట్రాక్ట్ కార్మికుల జాబితాను కౌంటర్‌లో పొందుపరిచారు. మరణించిన వారిలో 20 మంది సాధారణ ఉద్యోగులు, 16 మంది తాత్కాలిక కార్మికులు, 10 మంది కాంట్రాక్ట్ కార్మికులు. ఏ రాష్ట్రానికి చెందిన కార్మికులో వారి వివరాలు కూడా అందించారు. మరణించిన ఒక్కో కార్మికుడికి రూ. 1 కోటి చెల్లించడానికి కంపెనీ అంగీకరించిందని, ఈ మేరకు లేబర్ డిపార్ట్‌మెంట్‌కు లేఖ రాసినట్లు పేర్కొన్నారు. అయితే పరిహారం చెల్లింపుకు సంబంధించిన కాలపరిమితి ఇవ్వకపోవడం ఆందోళన కలిగించే విషయం. గల్లంతైన కార్మికులు కూడా మరణించినట్లు నిర్ధారించారు. అయితే ఇంకా డెత్ సర్టిఫికెట్లు విడుదల కాలేదు. గల్లంతైన వారిలో ఐదు మంది సాధారణ ఉద్యోగులు. ఇద్దరు తాత్కాలిక ఉద్యోగులు కాగా ఒకరు కాంట్రాక్ట్ ఉద్యోగి ఉన్నారని తెలిపారు. ఫ్యాక్టరీలో వారి ఉనికిని హాజరు రిజిష్టర్లు, బయోమెట్రిక్ డేటా, మొబైల్ లొకేషన్లు ధృవీకరించాయని కౌంటర్ పేర్కొంది. కంపెనీలో దుమ్ము, మండే స్వభావం కలది ప్రమాదకరంగా ఉందని. ఈ విషయాన్ని కంపెనీ నిర్లక్ష్యం చేసిందని వెల్లడించారు. దీనిపై కంపెనీకి ఉన్న బాధ్యత దాదాపు స్పష్టంగా ఉందన్నారు. నిపుణుల కమిటీ మధ్యంతర నివేదిక ఈ విషయాన్ని ధృవీకరించిందని పేర్కొన్నారు. కాగా 43 మరణ ధృవీకరణ పత్రాలు సిద్ధంగా ఉన్నాయని, మరో ముగ్గురివి పెండింగ్‌లో ఉన్నాయి. గల్లంతైన 8 మందికి సంబంధించిన సర్టిఫికెట్లు కూడా త్వరలో సిద్ధం కానున్నాయి. గల్లంతైన 8 మంది కోసం తహసీల్దార్ ప్రత్యేకంగా ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. కాగా మరణించిన, గల్లంతైన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు చెల్లించారు. గాయపడిన 28 మందిలో 11 మందికి తీవ్ర గాయాలు, 17 మందికి స్వల్ప గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. యాజమాన్యం 17 మంది కార్మికులకు రూ.4.5 లక్షలు, 7 మంది కార్మికులకు రూ. 9.5 లక్షలు, మరో కార్మికుడికి రూ.లక్ష చెల్లించింది. ఈ చెల్లింపులు ఇంకా స్పష్టంగా లేవు. ముగ్గురు కార్మికులకు ఇంకా చికిత్స కొనసాగుతోంది. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, అయితే ఇప్పటివరకు ఎవరినీ అరెస్టు చేయలేదని స్పష్టం చేసింది. జిల్లా ఫైర్ ఆఫీసర్ తరపున సంగారెడ్డిలోని మెజిస్ట్రేట్ కోర్టులో కేసులు దాఖలు చేయబడ్డాయని, వివరాలు కౌంటర్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సెక్షన్ 92 ఫ్యాక్టరీస్ యాక్ట్ కింద షోకాజ్ నోటీసు జారీ చేశారు. హై పవర్ కమిటీ నివేదిక ఇంకా విడుదల కాలేదని, నిపుణుల కమిటీ మధ్యంతర నివేదిక మాత్రమే విడుదల చేయబడిందని తెలిపారు. సెప్టెంబర్ 16న తదుపది విచారణ ఉందని అప్పటిలోగా తాము రిప్లై దాఖలు చేయాలని కౌంటర్‌లో పేర్కొన్నారు.
















**త్వరలో అందుబాటులోకి...**

# సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

## తుది దశకు చేరిన నిర్మాణ పనులు

- లక్ష చదరపు అడుగుల్లో భవనం
- 24 విభాగాల్లో అత్యవసర సేవలు, ఓపీడీ సేవలు
- కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నేలా వసతులు.. నిర్వహణ
- పటాన్‌చెరు నియోజకవర్గానికి తలమానికం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
- త్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం

**(పటాన్ చెరు, సిరి న్యూస్) :** దశాబ్దాల కాలంగా కాలుష్యంతో సహజీవనం చేసి అంతు చిక్కని వ్యాధులు, అనారోగ్యాలతో ఇటు ఆర్థికంగా అటు ఆరోగ్యపరమైన సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలకు, కార్మికులకు సాంత్వన చేకూరుస్తూ 300 కోట్ల రూపాయలతో పటాన్ చేరు పట్టణంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మా ణ పనులు తుది దశకు చేరుకున్నాయి. అతి త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభం చేసేందుకు అధికారులు, ఎమ్మెల్యే సైతం సన్నాహాలు చేస్తున్నారు. ఆసియాలోనే అతి పెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గ పరిధి లోని వివిధ పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికు లకు ఆధునిక వసతులతో, అత్యాధుని క వైద్య చికిత్సలతో.. లక్ష చదరపు అడుగుల్లో.. జి ప్లస్ టు అంతస్తుల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించడం చేపట్టారు. హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు, గత ప్రభుత్వ హ యాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రిని ప్రారంభించేందుకు అధి కారులు, ఎమ్మెల్యే సన్నాహాలు చేస్తున్నారు. తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరే షన్ (టీ ఎస్ ఎం ఎస్ ఐ డీ సి) ఆధ్వర్యంలో నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ నియంత్రణలో 200 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణ కొనసాగుతుం ది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్వహణ కోసం ప్రత్యేకంగా నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పారిశ్రామిక ప్రాంతంలో వెలువడే కాలుష్యం మూలంగా వచ్చే వ్యాధు లను గుర్తించి అందుకు అవసరమైన వైద్య విభాగాలను, నిపుణులైన వైద్యులు ఆస్పత్రిలో అందుబాటులో ఉంటాయి. దీంతో పాటు ప్రధానంగా పారిశ్రామిక వాడల్లో జరిగే ప్రమా దాలను దృష్టిలో ఉంచుకుని అందుకు అవస రమైన అత్యాధునిక శస్త్ర చికిత్స విభాగాలు సైతం ఇందులో ఏర్పాటు చేస్తున్నారు.

## ఆస్పత్రి నిర్మాణ వివరాలు

గ్రౌండ్ ఫ్లోర్ తో కలిపి మూడు అంతస్తుల్లో ఒక లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టారు.

### ఆస్పత్రిలో అందుబాటులో ఉండే వైద్యుల సేవలు:

జనరల్ సర్జరీ,
జనరల్ మెడిసిన్,
ఆర్థోపెడిక్,
కార్డియాలజీ,
ప్లాస్టిక్ సర్జరీ
సిటీ సర్జరీ,
డెర్మటాలజీ,
పల్మనాలజీ,
నెఫ్రాలజీ,
యూరాలజీ,
పీడియాట్రిక్,

### అందుబాటులో ఉండే వార్డులు:

ఎన్ ఐ సి యు వార్డ్,
డయాలసిస్ వర్డ్,
కార్డియాక్ వార్డ్,
ఎం ఐ సి యు వార్డ్,
న్యూరో వార్డ్,
కార్డియాక్ ఐసియు వార్డ్,
ఎన్ఎస్ఐసీయూ వార్డ్,
గైనకాలజీ వార్డు,
సర్జరీ వార్డ్,
జనరల్ మెడిసిన్ వార్డు,


### ల్యాబ్ సేవలు వివరాలు

మైక్రో బయాలజీ ల్యాబ్,
బయో కెమిస్ట్రీ ల్యాబ్,
పథాలజీ ల్యాబ్
బ్లడ్ బ్యాంక్,
క్యాత్ ల్యాబ్,




### ఎమ్మెల్యే ధన్య వాదాలు

ఆస్పత్రి నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించిన రాష్ట్ర ప్రభుత్వానికి స్థానిక శాసనసభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఆయన శుక్రవారం ఉదయం అధికారుల తో కలిసి కొత్త ఆసుపత్రి భవనం లో జరుగుతున్న పనుల ను స్వయంగా పరిశీలించారు.







# అన్నిరంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలి

- విద్యార్థులు ఇష్టమైన కోర్సులనే ఎంచుకోవాలి
- పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు
- ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు ఒక భాగంకావాలి
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం








**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 29 (సిరి న్యూస్) :** సంగారెడి అంబేద్కర్ గ్రౌండ్‌లో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జిల్లా క్రీడాభిమానులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ క్రీడా దినోత్సవాన్ని జెండా ఊపి, హాకీ పోటీలను ప్రారంభించారు. జాతీయ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా వేడుకలకు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథిగా హాజరై హాకీ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భముగా పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు మాట్లాడుతూ- అన్ని రంగాలలో ఆడపిల్లలను ప్రోత్సహించాలి. విద్యార్థులకు పుస్తకాలతో పాటు క్రీడలు కూడా సమానంగా అవసరం అని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పు రావాలని, విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సులు, రంగాలు ఎంచుకునే స్వేచ్ఛ కల్పించాలని సూచించారు. సౌండ్ మైండ్,ఇన్ సౌండ్ బాడీ అని ప్రాచీన తత్వవేత్తలు చెప్పిన వాక్యం ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులను వారి ప్రతిభ ప్రకారంస రైన రంగాలలో రాణించేలా దారి చూపాలని పిలుపునిచ్చారు. అలాగే ఆయన నికిత్ జారిన్, పూర్ణ వంటి విజయవంతమైన క్రీడాకారులను ప్రస్తావిస్తూ, వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పెద్ద హోదాలో ఉన్న చాలా మంది ప్రభుత్వ పాఠశాలల నుండే చదివారని గుర్తు చేశారు. గౌరవ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచనల మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అత్యుత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దడానికి కృషి చేస్తోంది అని వివరించారు.ఈ సందర్భంగా ఆయన ఫుట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ వంటి ఐదు క్రీడలను జిల్లాలో మరింత అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 21వ తేదీ నుండి టీంల రిజిస్ట్రేషన్ ప్రారంభం కానుందని తెలిపారు. రాబోయే డిసెంబర్ 25వ తేదీ (అటల్ బిహారీ వాజ్పేయి జయంతి) నాటికి జాతీయ స్థాయి క్రీడల ఎంపిక ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు. జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ-నేషనల్ స్పోర్ట్స్ డే ఉద్దేశం ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలను ఒక భాగంగా చేసుకోవాలని అన్నారు . క్రమశిక్షణ, మానసిక ఎదుగుదల, స్పోర్ట్స్ స్పిరిట్ అభివృద్ధికి, క్రీడలు బలమైన పునాది వేస్తాయని వివరించారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. సానుకూల దృక్పథం విద్యా విజయానికి మూలాధారమని వివరించారు. అభ్యాసం, ఉద్యోగం, క్రీడలు, అన్ని రంగాల్లో ఆడపిల్లలు సమాన అవకాశాలు పొందాలి అని పిలుపునిచ్చా రు. కేల్ ఇండియా కార్యక్రమం లో భాగంగా సంగారెడ్డి స్టేడియం అభివృద్ధికి ఎంపీ సహకారంతో దృష్టిసారిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో పీఈటీలు, హెచ్ఎంలు సమన్వయంతో క్రీడా సామగ్రిని సద్వినియోగం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి ఖాసీం భేగ్ , ఒలింపిక్స్ అసోసియేషన్ సెక్రటరీ-చంద్రశేఖర్,బాక్సింగ్ అసిస్టెంట్-హనుమంత్ గౌడ్, వాలీబాల్ అసిస్టెంట్-కృష్ణ, మచ్చేందర్, ఖోఖో-హరికృష్ణ, హాకీ-రాహుల్, సాయి కుమార్, టేక్వాండో-వాసు, కరాటే-వాసు, టీజీ పేట-సుభాష్, పేట టీఎస్-గౌసుద్దీన్, రగ్బీ-కిష్టయ్య, ఉపాధ్యాయులు, పి ఈ టి లు ,విద్యార్థులు పాల్గొన్నారు .



# కనీస వేతనం సాధనకై భారీ ర్యాలీ




**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 29 (సిరి న్యూస్) :** పెరిగిన ధరలకు అనుగుణంగా కాంటాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 పెంచాలని, చట్ట బద్ధమైన సౌకర్యాలు ఈఎస్ఐ పీఎఫ్ బోనస్ వీడిఏ ఓటి లీవులు వంటివి చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చలో కలెక్టరేట్ నిర్వహించి ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. కలెక్టరేట్ గేట్లు ఎక్కి ఆందోళన చేశారు అధికారులు బయటికి రావాలని కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలపై స్పందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కలెక్టరేట్ ఏవో, కార్మిక శాఖ ఏఎల్ఓ అధికారులు వచ్చి మెమోరండం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతున్నాయని కార్మికుల కనీస వేతనాలు మాత్రం పెరగడం లేదని అన్నారు. ధరలు మాత్రం పెంచి కార్మికుల కనీస వేతనాలు పెంచరా. అని ప్రభుత్వాలను ప్రశ్నించారు.. శ్రమటొడ్చి సంపద సృష్టిస్తున్న కార్మికుల పట్ల నిర్లక్ష్యం తగదని ప్రభుత్వాలకు హెచ్చరించారు. ఉత్పత్తిలో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగిస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా తక్కువ వేతనాలు ఇస్తూ ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండ వెట్టిచాకిరి చేయిస్తూ తీవ్ర శ్రమ దోపిడికి పాల్పడుతున్నయని అన్నారు. కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే పోరాటాలు తప్పవని హెచ్చరించారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన కార్మికుల బతుకులు మారడం లేదని అన్నారు. కనీస వేతనాలు పెంచమంటే ప్రభుత్వాలకు ఎందుకు బాధ అని అన్నారు. కనీస వేతనం 26 కలిపి పెంచాలని షెడ్యూల్ పరిశ్రమల కనీస వేతనాల జీవోలను సవరించాలని అరులైన కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో పోరాటాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.పాండు రంగ రెడ్డి, పి.బాగారెడ్డి, వి.ప్రవీణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు బి.నాగేశ్వరరావు, ఎం,యాదగిరి, విద్యాసాగర్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్, నాయకులు మల్లారెడ్డి, మహేష్, వెంకటేష్, శంకర్, సత్తిబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.




# రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 29 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో నిర్వహించ బోయే గ్రామ పంచాయతీల రెండవ విడత సాధారణ ఎన్నికలకు సంబంధించి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబాతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్ర వారం సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లా డుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు




ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ప్రతి ఓటు విలువైనదని పేర్కొంటూ, ఓటరు జాబితాలు సక్రమంగా సిద్ధం కావడం అత్యంత ముఖ్యమని తెలిపారు. ఓటరు జాబితాలపై వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని నిష్పాక్షికంగా పరిశీలించి, తక్షణమే పరి ష్కరించుటకు చర్యలు తీసుకొనబడతా యని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల రెండవ విడత ఎన్నికలు విజయవం తంగా, శాంతియుతంగా, పారదర్శ కంగా నిర్వహించుటకు జిల్లా యంత్రా గం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శ కంగా, శాంతియుతంగా జరిగే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకరిం చాలని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ స్టేషన్ డ్రాఫ్ట్ లిస్టు ప్రకటన, అలాగే గ్రామ పంచాయతి ఓటరు లిస్టుల తుది ప్రకటన, వార్డ్ వారిగా ఓటర్ల వివరాలు అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఒక కుటుంబం లోని అన్ని ఓట్లు ఒకే వార్డులో పొందుప రచే విధముగా సూచనలు జారీ చేశారు. ప్రచురితమైన ఓటరు జాబితాలలో ఎటువంటి లోపాలు, పొరపాట్లు, అభ్యం తరాలు ఉన్నచో సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు తేది 28 ఆగష్టు 2025 నుండి 30 ఆగష్టు 2025 వరకు తెలియజేయవలసినదిగా రాజకీ య పార్టీల ప్రతినిధులకు సూచించారు. మండల స్థాయిలో సమస్య పరిష్కారం కానిచో జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, సంగారెడ్డి కి అప్పీలు చేయ వచ్చును.ఆ అప్పీలు 31 ఆగష్టు 2025 న విచారణకు తీసుకొని తుది నిర్ణయం ప్రకటించబడిందని తెలిపారు. ఈ సమా వేశంలో కాంగ్రెస్ పార్టీ పాషా, బి.ఆర్. ఎస్.తారా సింగ్, బిజెపి.మాణిక్ రావు, సిపిఎం.అడివయ్యా, సిపిఐ.కృష్ణ, ఎంఐఎం.యాకూబ్ అలీ, టిడిపి. బదయ్య, బీఎస్పీ.డేవిడ్ పాల్గొన్నారు.

# నూతన పాలక మండలి సభ్యులకు సన్మానం



**సదాశివపేట. ఆగస్టు 29 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని శ్రీ ఈశ్వర మార్కండేయ దేవస్థానం దేవాలయ ధర్మకర్తల నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన పాలక మండలి చైర్మన్ గుజ్జరి వెంకన్న బాబు, సభ్యులు యం. రాజేశ్వర్, పి. మాణిక్యం, మాదాసు రామ కృష్ణ, మాలె అనిత, కె. హరి కృష్ణలను పులిమామిడి రాజు శాలువాలతో ఘనంగా సన్మానించి వారందరికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారా యణ, చాట్ల సిద్దన్న, పిల్లోడి విశ్వనాథం, కంది కృష్ణ, గుండు రవి, బిట్ల ప్రేమ్, శంకర్ గౌడ్, గుజ్జరి శంకర్, చిరంజీవి, అరుణ్, శరత్ చంద్ర, చిల్వేరి వెంకటేశం, గోనె శంకర్, తాలెల్మ రాము, నల్ల సాయి, శ్రీకాంత్, మహేష్, సోమ శంకర్, రాగం అనిల్, గుణాకర్, ఆనంద్, మాలె శ్రీను సంకూరి శివ, జగ్గారెడ్డి అభిమానులు, పి. ఎం ఆర్ యువసేన నాయకులు భక్తులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన



**పటాన్ చెరు, ఆగస్టు 29 (సిరి న్యూస్) :** పటాన్ చెరు డివిజన్ పరిధి, గౌతమ్ నగర్ కాలనీలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన కాలనీ కమ్యూనిటీ హాల్ పనులకు శుక్రవారం ఉదయం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో సమావేశాలు, సభలు ఏర్పాటు చేసుకునేందుకు కమ్యూనిటీ హాళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్య క్రమంలో పలువురు స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

**హత్నూర, ఆగస్టు 29 (సిరి న్యూస్) :** కాలేజీకు వెళ్లేటప్పుడు టిఫిన్ బాక్స్ తీసుకో వెళ్ళమని అమ్మమ్మ మందలించగా అమ్మాయి ఇంటర్ విద్యార్థి చున్నీతో ఉరి వేసుకొని మృతి చెందింది. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లో శుక్రవారం చోటుచే సుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం కొన్యాల గ్రామం లో ఉంటున్న వడ్డేపల్లి అనూష (16) అలియస్ మిన్పురీ అనూష తన అమ్మమ్మ దగ్గర ఉంటూ గుండ్ల మాచనూర్ గ్రామంలో ప్రభుత్వ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువు తుంది. కాలేజీకి వెళ్ళే టప్పుడు టిఫిన్ బాక్స్ తీసుకు వెళ్లడం లేదని అమ్మమ్మ వడ్డేపల్లి మల్లమ్మ తన తండ్రికి చెప్తానని మందలించగా తిరిగి ఇంటికి వచ్చి క్షనికావేశంలో హాలులో చున్నితో ఉరి వేసుకుని మృతి చెందింది. తండ్రి మిన్పురి మల్లేశం హత్నూర పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు.




# మౌలిక సదుపాయాలు కల్పించాలి

- **పర్యవేక్షించిన తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు**

**జహీరాబాద్ ఆగష్టు 29 (సిరి న్యూస్) :** జహీరాబాద్ మండలం టౌన్ గణేష్ నిమజ్జ నోత్సవంకీ ప్రధాన రహదారులు జహీరాబాద్ మండల కోత్తూరు నారింజ ప్రాజెక్ట్ సమీపంలో విద్యుత్ దీపాలకు సంభందించి అన్ని శాఖల అధికారులకు వెంటనే పనులు పూర్తి చెయ్యాలని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ఆదేశిం చారు.ఈ సందర్భంగా శుక్రవారం అల్గోల్ ప్రధాన రహదారి నుండి కోత్తూర్ వరకు ప్రధాన రహదారులను మరియు నారింజ ప్రాజెక్టును పర్యవేక్షించారు.అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు,నిమజ్జనోత్సవం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం నిమజ్జనోత్సవం జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్,మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి,మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్,డిసిసి ఉపాధ్య క్షుడు ముల్తాని,సీనియర్ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,కోత్తూర్ గ్రామ మాజీ సర్పంచ్ జగన్మోహన్,హర్షవర్ధన్ రెడ్డి,అశ్విన్ పాటిల్,జగదీశ్వర్ రెడ్డి,బాణోత్ రాజు నాయక్,జగదీశ్ గుప్తా మరియు సర్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సంగప్ప ముది రాజ్,ప్రధాన కార్యదర్శి రంగా అరుణ్,ప్రజాప్రతినిధులు,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణేషుని దగ్గర చరిత్రకారుల చిత్రపటాలు హర్షనీయం




**జహీరాబాద్ ఆగస్టు 29 (సిరి న్యూస్) :** జహీరాబాద్ దత్తగిరి కాలనీ పార్కు గణేష్ దగ్గర మన శివాజీ మహారాజ్ బాలగంగాధర్ తిలక్ గారి బొమ్మలు పెట్టడం హర్షదా యకం గణేష్ ఉత్సవాలుదేశ స్వతంత్రానికి నాంది పలికాయి .అందువల్ల స్వతంత్ర వీరుల మనం మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రతి మంటపము దగ్గర వాళ్ళిద్దరి ఫోటోలు పెట్టవలసిందిగా శివశక్తి కోరుచున్నది.





# విష జ్వరాలు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- హెల్త్ డైరెక్టర్ డా. రవీందర్ నాయక్

**మనోహరాబాద్, ఆగస్టు 29 (సిరి న్యూస్) :** వర్షాలు కురుస్తున్నందున ప్రజల కు విష జ్వరాలు సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్. రవీందర్ నాయక్ వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన మనోహ రాబాద్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఆస్పత్రిలో ఉన్న రోగులను పరిశీలించి అందుతున్న వైద్య సేవల పై అడిగి తెలుసుకున్నారు. రికార్డులను, వైద్య సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. రోజు వారీగా ఆస్పత్రికి వస్తున్న రోగుల వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్య సేవలు, పంపిణీ చేస్తున్న మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫా యిడ్ వంటి రోగాలతో ప్రజలు ఇబ్బం దులు పడకుండా చూడాలని, అలాంటి రోగాలు ప్రజలకు దరిచేరకుండా చర్యలు చేపట్టాలని డాక్టర్లకు సూచించారు. గర్భిణీ స్త్రీల నమోదును పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలలో పరిశుభ్రతను పాటించి దోమలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట డాక్టర్లు జోష్నా, జ్ఞానేశ్వర్, ఎంఓబాల నర్సయ్య, పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న సునీత లక్ష్మారెడ్డి



**వెల్దుర్తి ఆగస్టు 29 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన కొనింటి క్రిష్ణ 13 సంవత్సరాల క్రితం ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి కొన్ని ఇబ్బందుల్లో చిక్కుకొని కుటుంబ సభ్యులతో సంబంధాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో దుబాయ్ లో ఉంటున్న కామారెడ్డి వాస్తవ్యులు శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి సమీప బంధువు అయినటువంటి హన్మంత్ రెడ్డి లక్షల రూపాయలు ఖర్చు చేసి దుబాయిలో ఉన్నటువంటి కృష్ణకు తగిన సదుపాయాలు కల్పించి గత కొద్దిరోజులుగా తన వద్ద నివాసం ఏర్పరిచి తిరిగి ఆ వ్యక్తిని తన సొంత గ్రామానికి క్షేమంగా పంపించాడు. ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి నర్సాపూర్ శాసన సభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి కి, అలాగే దుబాయిలో సహాయ సహకారాలు అందించిన హనుమంత్ రెడ్డికి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. వారు చేసిన సహాయం మర్చిపోలేదని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వద్దు

- విధులకు ఆటంకం కలిగిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవు
- నర్సాపూర్ సీడీపీవో హేమా భార్గవి

**శివంపేట్ ఆగస్ట్ 29 (సిరి న్యూస్) :** నర్సాపూర్ ప్రాజెక్ట్ పరిధిలోని శివంపేట మండలం అంగన్వాడీ టీచర్ల తో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నర్సాపూర్ ఐసిడిఎస్ సిడిపిఓ హేమా భార్గవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. ప్రతి అంగన్వాడి కేంద్ర పరిసర ప్రాంతం కూడా శుభ్రంగా పెట్టుకోవాలని ప్రతిరోజు శుభ్రమైన నీటితో శుభ్రమైన వంటపాత్రలలో వంట చేయాలని తెలియపరిచారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ఆట పాటల ప్రీస్కూల్ విద్యాబోధన చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం చేసే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి టీచర్లు ప్రతిరోజు ఆన్లైన్ వర్క్ పూర్తి చేయాలన్నారు. ఆన్లైన్ సమస్యలు ఉంటే సూపర్వైజర్లకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల సూపర్వైజర్లు వసుమతి



సంతోష. అంగన్వాడిటీచర్లు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి మరమ్మతు పనులు చేయాలి

- పర్యవేక్షించిన తహసీల్దార్



**నార్సింగి, ఆగస్టు 29 (సిరి న్యూస్):** గత మూడు రోజులుగా కురుస్తున్న అతి భారీ వర్షాలకు వల్లభాపూర్ అటవీ ప్రాంతం లో చెరువు, కుంటలు పొంగి పొర్లాయి. ఆ నీరు మండల పరిధిలోని జాతీయ రహ దారి 44, వల్లభాపూర్ పై ఉధృతంగా ప్రవ హించి బుధవారం వాహనాల రాకపోకలకు గంటల కొద్దీ తీవ్ర అంతరాయం ఏర్ప డింది. వరద నీటి ప్రవాహానికి రహదారి కి వేసిన మట్టి (గ్రావెల్) కొట్టుకు పోయినందున రోడ్డు పై వాహనాలు ప్రయాణిస్తే, రోడ్డు దిగబడే ఆస్కారం తో అక్కడ ప్రయా ణం ప్రమాదకరంగా మారింది. గురువా రం మెదక్ ఎంపీ రఘునందన్ రావు మం డల పర్యటన సందర్భంగా ఎన్.హెచ్.ఏ.ఐ, జీఎంఆర్ సంస్థ అధికారుల తో ఫోన్ లో మాట్లాడి వెంటనే రోడ్డుకు అవసరమైన మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. శుక్రవారం వర్షం కాస్త తెరిపి నివ్వడం తో సంభందిత అధికారులు రోడ్డు కు గ్రావెల్ (మట్టి) పోసి మరమ్మత్తులు నిర్వహించారు. రోడ్డు మరమ్మత్తు పనులను తహసీల్దార్ గ్రేస్ బాయి ఇరిగేషన్ శాఖ ఏఈ సాయి కిరణ్, ఆర్.ఐ శ్రీధర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ రవి కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ తో పాటు పరిశీలించారు. మండలం లోని అన్ని చెరువులు, కుంటలు, వాగులు పొంగి పొర్లుతున్నాయని, అలాగే జిల్లా కు రెడ్ అలెర్ట్ జారీ చేయడం జరిగిందని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తహశీల్దార్ గ్రేస్ బాయి ప్రజలను హెచ్చరించారు.

# రోడ్డు భద్రతపై అవగాహన

- ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి

**పెద్ద శంకరంపేట ఆగస్టు 29 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శంకరంపేట మండలం బస్టాండ్ వద్ద ట్రాఫిక్ అవేర్నెస్ కల్పించడం జరిగింది ఇందులో భాగంగా హెల్మెట్ దారుణ ఫోర్ వీలర్ వెహికల్స్ సీట్ బెల్ట్ ధరించడం డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదు పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలలో ఎక్కించుకోకూడదు జాతీయ రహదారిపై అధిక వేగంతో పరిమితికి మించిన వేగంతో వెళ్లకూడదు వాహనంల పత్రములు కలిగి ఉండటం మైనర్ డ్రైవింగ్ చేయకూడదు వివిధ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహ న చేయడం జరిగింది. నేషనల్




లైవ్ అథారిటీ అధికారులు శంకరంపేట పోలీస్ అధికారులు పాల్గొన్నారు.






# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

- **చౌటకూర్ బస్తీ దావఖాన , ఆకస్మిక తనిఖీ**
- **జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 29 (సిరి న్యూస్) :** విద్యార్థులు దారి తప్పకుండా క్రమశిక్షణతో ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులది చౌటకూర్ బస్తీ దావఖాన , ఆకస్మిక తనిఖీ భావి సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చౌటకూర్ లో కలెక్టర్ ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చోటాకూర్ లోని బస్తీ దావఖాన,అంగన్వాడి కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. మండల కేంద్రమైన చోటాకూర్ లోని బస్తీ దవాఖాన ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో మందుల లభ్యత, జ్వర చికిత్స రికార్డులను ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించారు. దావఖాన ద్వారా రోగులకు మెరుగైన వైద్య చికిత్సలందించాల ని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామ పంచాయతీల సిబ్బందితో కలిసి అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంను కలెక్టర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్యం, బరువు విరువరాలను కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా. గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారం నాణ్యతను పరిశీలించారు. భోజనం చేస్తున్న చిన్నారులను చూసి కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం చోటాకూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించార . పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాల లభ్యత, డిజిటల్ బోధన విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. బావి భారత్ నిర్మాణం తరగతి గదుల్లోనే అవుతుందన్న బాపూజీ కలలను నిజం చేయాలని సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేని కలెక్టర్ అన్నారు. ఉపాధ్యాయులు తమ విద్యార్థులలో క్రమశిక్షణను పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో జరుగుతున్న డిజిటల్ బోధన విధానాన్ని ఉపాధ్యాయులు విద్యార్థుల పై అమలు చేస్తున్న ముఖ గుర్తింపు హాజరు విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. విద్యా,వైద్య రంగాల్లో నాణ్యమైన సేవలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు , వైద్యాధికారులు , ఉపాధ్యాయులు,శిశు సంక్షేమాధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# కూలిన 12 నివాస గృహాలు

- **మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్**



**వెల్దుర్తి ఆగస్టు 29 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి మండలంలోని వెల్దుర్తి, చేరిలా, జలాల్పూర్ , బండ పోచంపల్లి, గ్రామాలలో 12 నివాస గృహాలు పూర్తిగా దెబ్బతిన్నాయని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్ తెలిపారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని స్థానికులు అధికారులను కోరారు.నష్టపోయిన తమను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్ యాదవ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# గల్లంతైన మృతదేహం లభ్యం



**మెదక్ ఆగష్టు 28 (సిరి న్యూస్) :** భారీ వర్షాలు వరద ఉధృతి కారణంగా నీటిలో గల్లంతైన హావేలి ఘనపూర్ మండలం రాజ్ పేట గ్రామానికి చెందిన దామరంచ యాదగౌడ్ 32 మృతదేహం సమీప పొలాల మధ్య శుక్రవారం లభ్యమయింది.రెండు రోజుల క్రితం వాడి రాజ్ పేట్ గ్రామాల మధ్య ఉన్న గంగమ్మ వాగు దాటుతుండగా ఆటోతో సహా గల్లంతైన రాజ్ పేట గ్రామానికి చెందిన బెస్త సత్యనారాయణ, దామరంచ యాదగౌడ్ ఇద్దరు గంగమ్మ వాగులో గాల్లంతావగా సత్యనారాయణ మృతదేహం గురువారం లభించింది.కానీ యాదగౌడ్ మృతదేహం కోసం రెండు రోజులుగా జిల్లా యంత్రాంగం గాలించగా సమీప పంట పొలాల లోఎట్టకేలకు లభించింది.యాదగౌడ్ కు భార్య స్నేహ ముగ్గురు కుమారులు ఉన్నాట్లు స్థానికులు తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు యాదగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.




# యూరియా కోసం దుకాణాల వద్ద బారులు

- **వర్షం సడలింపుతో రైతుల పాట్లు**

**గుమ్మడిదల, ఆగస్టు 29 (సిరి న్యూస్):** గత నాలుగు రోజులుగా వర్షాలు కురిసి సడలింపు ఇవ్వడంతో రైతులు ఎరువుల కోసం బారులు తీశారు. శుక్రవారం పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలో రెండు ఎరువుల దుకాణాలలో యూరియా రావడం వల్ల రైతులు పనులను వదులుకొని ఒక్కసారిగా రోడ్డుపైకి చేరుకున్నారు. గత నాలుగు రోజుల నుంచి వర్షాలు కురిసి పోవడం మూలాన రైతులు ఊపిరి పీల్చుకొని యూరియా కోసం పాట్లు యూరి యాను తీసుకొని పోయారు. యూరియా పంపిణీ చేయు విషయంలో షాపు యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రైతుల యొక్క ఆధార్ కార్డు నెంబర్ ను నమోదు చేసిన తర్వాత ఫోన్ కు ఓటిపి వస్తేనే యూరియా పంపిణీ చేయవలసిన పరిస్థితి ఎదురయింది. శుక్రవారం వాతావరణం ఎండ కనిపించడంతో రైతులు యూనియన్ తీసుకుపోయి పంట పొలాలలో చల్లుకునేందుకు సిద్ధమైనారు.


# సాయి గణేష్ షాపింగ్ మాల్ ప్రారంభం

- **ఎంపీ రఘునందన్ రావు**



**సదాశివపేట. ఆగస్టు 29 (సిరి న్యూస్) :** సదాశివపేటలో మెదక్ జిల్లాలోనే అతిపెద్ద సాయి గణేష్ షాపింగ్ మాల్ ను ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ సాయి గణేష్ షాపింగ్ మాల్ ను ఏర్పాటు చేసిన రేవులపల్లి మల్లికార్జున్ ను అభినందించడం జరిగింది. షోరూమ్ ఏర్పాటు చేయడం ద్వారా మరి కొందరికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం ఎంపీ రఘునాధన్ రావు ను రావులపల్లి మల్లికార్జున్, జీర్లపల్లి వెంకన్న శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీర్లపల్లి సంజయ్ గుప్తా, జిర్లపల్లి అజయ్ గుప్తా, బిజెపి నాయకులు రాజేశ్వర రావు దేశ్పాండే, మాణిక్ రావు, కోవూరి సంగమేశ్వర్, తోట చంద్రశేఖర్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ముసాయిదా ఓటర్ లిస్ట్ పై ఆల్ పార్టీ మీటింగ్



**ఝరాసంగం ఆగస్టు 29 (సిరి న్యూస్) :** రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ లీస్ట్ పై నేడు ఎంపీపీ కార్యలయంలో ఆల్ పార్టీ సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మంజుల తెలిపారు.సమావేశం ఉదయం 11 గంటలకు ఉంటుందని అన్ని పార్టీల మండల స్థాయిప్రతినిధులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని మండల అభివృద్ధి అధికారి కోరారు. సమావేశంలో ఓటర్ లీస్ట్ ముసాయిదా,పోలింగ్ స్టేషన్ల విషయలపై చర్చించడం జరుగుతుందన్నారు.



# హామీ ఇచ్చారు.. అండగా నిలిచారు

- మృతుడి కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం చెక్కులు అందజేత
- కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే జీఎంఆర్
- యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం
- కృతజ్ఞతలు తెలిపిన మృతుడి కుటుంబ సభ్యులు
- ప్రతి పరిశ్రమ భద్రత ప్రమాణాలు పాటించాలి

**పటాన్ చెరు, ఆగస్టు 29 (సిరి న్యూస్):** హామీ ఇస్తే అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచి వారి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించారు. గత నెల రోజుల క్రితం..బీహార్ రాష్ట్రానికి చెందిన సురేష్ సింగ్ యాదవ్ (34) పటాన్చెరు డివిజన్ పరిధిలోని అగర్వాల్ రబ్బర్స్ పరిశ్రమలో కాంటాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ స్థానిక కార్మికులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి 65 లక్షల రూపాయల నష్టపరిహారం అందించేలా ఒప్పించారు. అనంతరం బంధువుల సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులతో అంగీకార పత్రాన్ని అందించారు. ఒప్పందానికి అనుగుణంగా... గురువారం సాయంత్రం పటాన్చెరు లోని క్యాంపు కార్యాలయంలో పరిశ్రమ ప్రతినిధులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఇతర భారతీయ సంక్షేమ సంఘం ప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే జిఎంఆర్ చేతులమీదుగా.. మృతుడి కుటుంబ సభ్యులకు 60 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ప్రతి పరిశ్రమ భద్రత ప్రమాణాలను పాటిస్తూ.. కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సేఫ్టీ నిబంధనలు పాటించకుండా పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల జీవితాలను ప్రమాదాల్లోకి నెట్టి వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమలలో పని చేస్తున్న క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికులకు పని ప్రదేశాల వద్ద పూర్తి స్థాయి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ పరిహారం డబ్బుని మృతుని భార్యతో పాటు.. వారి పిల్లల పేర్లపై ఫిక్స్డ్ డిపాజిట్లు చేసి వారి భవిష్యత్తుకు భరోసా అందిస్తున్నామని తెలిపారు.

## నూతన చైర్మన్ ప్రమాణ స్వీకారం



**సదాశివపేట.ఆగస్టు 29 (సిరి న్యూస్):** ఈశ్వర మార్కండేయ పాలక మండల చైర్మన్ గా వెంకన్న ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిజిఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి  సదాశివపేట పట్టణంలోని ఈశ్వర మార్కండేయ మందిర పాలక మండల చైర్మన్ గా వెంకన్న ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పాలకమండలి కార్యకలాపాల ద్వారా దేవాలయ అభివృద్ధి, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు. కొత్త చైర్మన్ వెంకన్నకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన వెంకన్న మాట్లాడుతూ భక్తుల సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధి చేసి, పారదర్శకతతో పాలన నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సిద్దన్న, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, దేవదాయ శాఖ ఈవో రామారావు, నాయకులు పులిమామిడి రాజు, శేఖర్,చిరు, బిట్ల ప్రేమ్, పట్లూరి నాగరాజుగౌడ్, శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కొండాపూర్, ఆగస్టు 29 (సిరి న్యూస్):** కొండాపూర్ మండల్ మల్కాపూర్ పెద్ద చెరువు నిండడంతో కొండాపూర్ మండలం కేంద్రంలోని అన్ని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సత్తయ్య గౌడ్ తెలియజేశారు. మల్కాపూర్ పెద్ద చెరువు నిండి పొర్లడంతో ముందస్తుగా గేట్లను ఎత్తివేశారు. అత్యవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి. ఈ సందర్భంగా డీఎస్పీ తోపాటు ఆర్డీవో రవీందర్ రెడ్డి,  ఎస్సై సోమేశ్వరి, సీఐ సుమన్ కుమార్, కొండాపూర్ మండలం తాసిల్దార్ అశోక్, ఆర్ ఐ రాజు, నీటిపారుదల శాఖ, రెవెన్యూ సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శి, మరియు మామిడిపల్లి అనిల్ ఉన్నారు.

# కమిషనర్ ను సన్మానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు

**సదాశివపేట. ఆగస్టు 29 (సిరి న్యూస్)**: సదాశివపేట మున్సిపాలిటీకి నూతనంగా వచ్చిన కమిషనర్ శివాజీని మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా వేసి పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంతోష్, వాజిద్, లాజర్,నితిన్, దిలీప్ నరేష్ నవీన్ రాహుల్ సుమన్, నందు, శశి, యూసఫ్, శీను, తదితరులు పాల్గొన్నారు.

